విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

ఆదివారం 15, జూన్ -2025 4 పేజీలు



బిల్డింగ్ పూర్తి కాకుండానే స్కూల్ నిర్వహణపై చర్యలు తీసుకోవాలి- ఏఐఎస్ఎఫ్, పిడిఎస్‌యు

నారాయణ విద్యాసంస్థలకు కొమ్ముకాస్తున్న నెల్లూరు జిల్లా విద్యాశాఖ అధికారులు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: నెల్లూరు నగరంలోని ప్రశాంతి నగర్లో కొత్తగా నారాయణ సీబీఎస్సీ పేరుతో పాఠశాలను నిర్వహిస్తున్నారు. బిల్డింగ్ ఇంకా పూర్తి కాకుండానే అందులో క్లాసులు నిర్వహిస్తున్నారని ఏఐ ఎస్ఎఫ్, పిడిఎస్‌యూ ఆధ్వర్యంలో స్కూల్ ముందు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్కే.మస్తాన్ షరీఫ్ మాట్లాడుతూ ప్రశాంతి నగర్‌లోని నారాయణ స్కూల్కు పర్మిషన్ లేకపోయినా అక్రమంగా అడ్మిషన్ చేస్తున్నారని, అదేవిధంగా తరగ తులు నిర్వహిస్తున్నారని, దీనిపైన ఉన్నతాధికారులు పట్టించు కోకపోవడం చాలా దారుణమని అయన తెలి పారు. మంత్రి నారాయణ మున్సిపల్

2

21న జిల్లావ్యాప్తంగా నిర్వహించే యోగాను

విజయవంతం చేయాలి : జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ కె.కార్తీక్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21న జిల్లావ్యాప్తంగా నిర్వహించే యోగా కార్యక్రమాల్లో ప్రజలందరూ పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ కె కార్తీక్ పిలుపునిచ్చారు. యోగాంధ్ర 2025 కార్యక్రమంలో భాగంగా జూన్ 21 యోగా దినోత్సవానికి ప్రజలను సన్నద్ధం చేసేందుకు శనివారం ఉదయం నెల్లూరు ఏసి సుబ్బారెడ్డి స్టేడియంలో జిల్లా సైనిక సంక్షేమ శాఖ, ఎన్‌సిసి విభాగంసంయుక్తంగా నిర్వహించిన సన్నాహక సామూహిక యోగా కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ కె కార్తీక్, మున్సిపల్ కమిషనర్ నందన్, జిల్లాస్థాయి అధికారులు, ఉద్యోగులు, స్థానిక ప్రజలు, చిన్నారులు అందరూ యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి కలెక్టర్ కార్తీక్ మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయిలో నిర్వహిస్తున్న యోగాంధ్ర అవగాహన కార్యక్రమాలకు విశేష స్పందన లభిస్తుందన్నారు. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ప్రజలను సన్నద్ధం చేసేందుకు ఈ సన్నాహక సామూహిక యోగా కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహించినట్లు చెప్పారు. జూన్ 21న జిల్లా వ్యాప్తంగా గ్రామ, వార్డు స్థాయిలో 7వేల ప్రాంతాల్లో 124మంది మాస్టర్ ట్రైనర్లు, 5000 మంది పైగా సచివాలయ యోగా అభ్యాసకుల చేత యోగా కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రజలందరూ కూడా యోగాను ఒక దినచర్యగా మార్చుకోవాలనేది ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశంగా కలెక్టర్ చెప్పారు. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజున జిల్లాలో నిర్వహిస్తున్న యోగా కార్యక్రమాల్లో ప్రజలందరూ పెద్దఎత్తున పాల్గొనాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమ అధికారి జి. హరికృష్ణ, నోడల్ అధికారి, జిల్లా క్రీడాప్రాధికారసంస్థ అధికారి యతిరాజ్, సెట్నల్ సీఈవో నాగేశ్వరరావు, డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ సుజాత, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీ రాజ్ ఎస్ఈలు వెంకటరమణ, అశోక్ కుమార్, మెప్మా పిడి లీలారాణి, యోగా గురువులు స్వప్న, ముత్యాల రవీంద్ర, 24 ఆంధ్ర బెటాలియన్ ఎన్ సీసీ విద్యార్థులు, మాజీ సైనికులు, పెద్ద ఎత్తున మహిళలు, విద్యార్థులు, ఉద్యోగులు పాల్గొన్నారు

యోగప్రతి ఒక్కరి దైనందిక జీవితంలో భాగం కావాలి -ఆర్టీవో టీ.వీ నాగలక్ష్మి

విశాలాంధ్ర-కందుకూరు: కందుకూరు ప్రాంతీయ రవాణా శాఖ అధికారి టి .వి నాగలక్ష్మి ఆధ్వర్యంలో ఫ్రీ ఇంటర్నేషనల్ యోగ డే సెలబ్రేషన్స్‌ను కందుకూరు ప్రాంతీయ రవాణా శాఖ అధికారి కార్యాలయంలో నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో భాగంగా యోగా ప్రాముఖ్యత గురించి వివరించారు. యోగా అనేది శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యానికి ఎంతో ముఖ్యమైందన్నారు. ఇది ఒత్తిడిని తగ్గించడంలో, మానసిక స్థితిని మెరుగుపరచడంలో, శ్వాసకోశ వ్యవస్థను మెరుగుపరచడంలో సహాయపడుతుందన్నారు. యోగా ద్వారా, శరీరానికి, మనసుకు ప్రశాంతత లభిస్తుంది, దృఢత్వం, వశ్యత పెరుగుతాయన్నారు. అదేవిధంగా యోగా వల్ల మానసిక ఆరోగ్యం, ఆధ్యాత్మిక అభివృద్ధి, రోగనిరోధక శక్తి, నిద్ర కలుగుతాయని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కందుకూరు మోటార్ వాహన తనిఖీ అధికారి చెన్నూరి రాంబాబు మాట్లాడుతూ యోగా ధ్యానం, మైండ్‌ఫుల్‌నెస్ శ్వాస వ్యాయామాల ద్వారా ఒత్తిడి, ఆందోళన డిప్రెషన్ వంటి సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుందన్నారు. ఇది మానసిక ప్రశాంతతను, ఏకాగ్రతను పెంచుతుంది. మానసిక స్పష్టతను అందిస్తుంది అని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కందుకూరు హరిణి హాస్పిటల్ డాక్టర్ మల్లికార్జున్ రావు మరియు చక్కా కేశవులు , ఆర్ ఎస్ ఎస్ సభ్యులు, ఎల్ఐసి డిఓ శశిధర్ రెడ్డి ప్రాంతీయ రవాణా శాఖ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరుబ్లడ్ సెంటర్‌కు రాష్ట్ర స్థాయి అవార్డు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: జూన్ 14 ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా శాఖ లో ఉన్న బ్లడ్ సెంటర్ కి రాష్ట్ర స్థాయి లో అవార్డు లబించింది. ఈ అవార్డు ను ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి రాష్ట్ర శాఖ ఛైర్మన్ వై. డి. రామరావు, జెనరల్ సెక్రెటరీ, సీఈఓ అశ్విని కుమార్ పరీదా కోశాధికారి రామచంద్ర రాజు వారి ఆద్వర్యంలో గుంటూరు లో భారతీయ విద్యా భవన్ లో ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య, కుటుంబ సంక్షేమం వైద్య విద్య మంత్రి సత్య కుమార్ యాదవ్ చేతులమీదగా 2023-24 గాను 16401 యూనిట్స్ %ు% 2024-25 గాను 15743 యూనిట్స్ ను రక్తము సేకరించినందున రెడ్ క్రాస్ శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా శాఖ వైస్ ఛైర్మన్ చమర్తి జనార్ధన్ రాజు బ్లడ్ సెంటర్ కన్వీనర్ చంద్రగిరి అజయ్ బాబు కు అవార్డును అందచేశారు. అనంతరం నెల్లూరు జిల్లా నందు ఇండస్ట్రీ / పిఎస్యూ విభాగం నందు కౌషల్ సింగ్, సేఫ్టీ హెడ్, అదాని కృష్ణపట్నం పోర్ట్, ఒక్క రోజులో అత్యధిక రక్త సేకరణ చేసినందుకు గానుసురేంద్ర కుమార్ %ు% టీం, శ్రీసిటీ వారికి రెండవ స్థానం నందు అవార్డును ప్రదానం చేశారు. తదుపరి రాష్ట్ర స్థాయిలో అత్యాదికంగా 119 సార్లు రక్త దానం చేసిన ఏకైక వ్యక్తి గామదనపల్లిమధుసూదన్ రావు, రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ మోటివేటర్ కు రాష్ట్ర మంత్రిచే అవార్డునుబహుకరించి ప్రశంసించారు.

ఆదాల వర్గీయులను పార్టీకి దూరం చేస్తున్న ఆనం విజయ్ -సన్నపురెడ్డి పెంచల్ రెడ్డి ధ్వజం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ఆనం విజయ్ కుమార్ రెడ్డిపై సన్నపురెడ్డి పెంచల్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. నెల్లూరు రేబాల వారి వీధిలో శనివారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆనం విజయ్ కుమార్ రెడ్డి ఏ రోజు కూడా నెల్లూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులను కలుపుకోలేదు. మాలాంటి వాళ్లందరినీ కలుపుకొని పార్టీ బలోపేతం చేసేందుకు ఏ రోజు కూడా ఆనం విజయ్ కుమార్ రెడ్డి ప్రయత్నం లేదు 2024 ఎన్నికల్లో వైసీపీ గెలుపు కోసంమేమంతా కష్టపడి పనిచేసాము. నాకు గాని విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డికి గాని ఆదాలకు సన్నిహితంగా ఉన్న వారికి గాని ఏ రోజు కూడా విజయ్ కుమార్ రెడ్డి కనీసం సమాచారం ఇవ్వలేదు. 80 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ చరిత్ర ఆనం కుటుంబంది ఆనం విజయ్ కుమార్ రెడ్డి రాజకీయంగా ఇలా వ్యవహరిస్తారని ఊహించలేదు అయ్యా విజయ్ కుమార్ రెడ్డి మీరు నెల్లూరు రూరల్ వైసిపి ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టిన తర్వాతవైసిపి పరిస్థితి ఏ విధంగా ఉందో ప్రతి ఒక్కరికి తెలిసిందే. ఆదాల ప్రభాకర్ రెడ్డి ఉన్న కాలంలో వైసిపి బలోపేతంగా ఉంటే నేడు అత్యంత బలహీనంగా ఉందివైసిపి ఇన్చార్జి పదవి తీసుకొని సంవత్సరం అవుతుంది ఎక్కడైనా కనీసం గ్రామసభ అన్న పెట్టావా పార్టీ పరిస్థితి అత్యంత కడు దయనీయంగా ఉంది. గత సంవత్సరం కాలంగా వైసీపీ బలోపేతానికి నువ్వేం చర్యలు తీసుకున్నావో చెబుతూవు రానీ పక్కన చేరి నలుగురు భజన చేస్తూ పొంగిపోయి వారికి పదవులాపార్టీలో మొదటి నుంచి పనిచేస్తున్న చాలామందికి పదవుల్లో మొండి చేయి చూపారు వైయస్ జగన్మోహన్ రెడ్డి నెల్లూరు రూరల్‌లో వైసీపీని బలోపేతం చేయమని మీకు పదవిని అప్పగిస్తే వైసీపీని అద్వానంగా చేశారునెల్లూరు రూరల్నియోజకవర్గంలోని18 గ్రామాల్లో ఎక్కడ వైసిపి బలోపేతంగా ఉందో చెప్పు నువ్వుఏ గ్రామాల్లో పర్యటించావో చెప్పు చింతా రెడ్డిపాలెంలో కూర్చొని వైసీపీ సమావేశాలు పెట్టుకోవడం కాదు. చింతా రెడ్డిపాలెంలో లిస్టులు తయారు చేయడం కాదు. వైసిపి బలోపేతానికి నువ్వేం చేశావు. పార్టీ రాష్ట్ర అధిష్టానం నెల్లూరు రూరల్ పరిస్థితులపై దృష్టి సారించాలి. ఆనం కుటుంబంతో నేను 35 సంవత్సరాలు సుదీర్ఘంగా ప్రయాణం చేశా. కానీ ఆనం విజయ్ కుమార్ రెడ్డి వ్యవహార శైలి పార్టీని తిరోగమన దిశలో నడిపిస్తోంది. వైసిపి బలోపేతం కోసం నిరంతరం శ్రమిస్తున్న వారిని పార్టీ నుంచి బయటికి పంపెందుకు ఆనం విజయ్ కుమార్ రెడ్డి ప్రయత్నాలు చేస్తున్నారు. 2013, సంవత్సరంలోనా బిల్డింగును పగలకొట్టారుకాకాని గోవర్ధన్ రెడ్డి ఇబ్బందుల్లో జైలులో ఉంటే నెల్లూరు నగర అధ్యక్షుడుని ఏ విధంగా మారుస్తారు. వైసీపీలో జరుగుతున్న తప్పులను సరిదిద్దాలికోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సహకారంతోనే ఆనం అరుణమ్మ జడ్పీ చైర్మన్ అయింది.వైసీపీ నగర వైసీపీ అధ్యక్షులుగా నేను ఉన్నాను.. కష్టపడి పార్టీకి పనిచేశా..కానీ కనీస సమాచారము లేకుండా ముఖ్య నేతలకుకూడా సమాచారం ఇవ్వకుండా నగర అధ్యక్షుడిని మార్చడం మంచి పద్ధతి కాదుకనీసం నాకు చెప్పకుండానే వైసిపి నగర అధ్యక్షుడిని నియామకం చేశారుఆదాల ప్రభాకర్ రెడ్డి వెంట నడిచిన ఆయన అనుచరు లను, నాయకులను ఆనం విజయ్ కుమార్ రెడ్డి

2

పార్టీకి దూరం చేస్తున్న ఆనం విజయ్ -సన్నపురెడ్డి పెంచల్ రెడ్డి ధ్వజం

(మొదటి పేజీ తరువాయి)

ఇబ్బందులు పెడుతున్నారు.. ఆదాల ప్రభాకర్ రెడ్డి దగ్గర ఉన్నారన్న కారణంతో కనీసం పార్టీ కార్యక్రమాల సమాచారం కూడా చెప్పడం లేదు మాజీ ఏఎంసి చైర్మన్ యేసు నాయుడు, విజయ డైరీ చైర్మన్ కొండ్రె డ్డి రంగారెడ్డి, హరిబాబు యాదవ్ తో సహా మాకు ఎవరికి కూడా విజయ్ కుమార్ రెడ్డి కనీసం కార్యక్రమాల గురించి సమాచారం ఇవ్వడం లేదు ఆదాలతో ఉన్నారన్న ఒకే ఒక కారణంతో మాపైవివక్షచూపుతున్నారు అని పెంచల్ రెడ్డి అన్నారు ఏది ఏమైనా ఆనంద్ విజయకుమార్ రెడ్డి వల్ల రూరల్ నియోజకవర్గం లో పార్టీకి తీరని నష్టం కలుగుతుందని ఇప్పటికైనా పార్టీ అధిష్టానం ఆ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఆయన సూచించారు.

బిల్డింగ్ పూర్తి కాకుండానే స్కూల్ నిర్వహణపై చర్యలు తీసుకోవాలి- ఏఐఎస్ఎఫ్, పిడిఎస్యు

(మొదటి పేజీ తరువాయి)

శాఖ తీసుకోవ డానికి కారణం ఈ రాష్ట్రవ్యాప్తంగా పర్మిషన్ లేకుండా ఉన్నటువంటి నారా యణ పాఠశాల కళాశాలలకు పరిమిషన్లు ఇప్పించేందుకే ఆ శాఖను తీసుకున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ఒక బాధ్యతాయుతమైనటువంటి విద్యాశాఖ అధికారి అయినటు వంటి నెల్లూరు జిల్లా డీఈవో సమస్య ఉందని ఫోన్ ద్వారా తెలియజేస్తే ఆ సమస్య ఉన్నటువంటి పాఠశాల ప్రిన్సిపల్ తో డిఈవో గారు మాట్లాడుతూ వాళ్ళ సమస్య ఏంటో చూడండి అని చెప్పడం చాలా బాధాకరమైన విషయం అని తెలియజేశారు. పిడిఎస్యూ నెల్లూరు జిల్లా సెక్రెటరీ షేక్ షారుఖ్ ఖాన్ మాట్లాడుతూ అక్రమంగా బుక్స్ అమ్ముతూ విద్యార్థుల తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి అడ్మిషన్లు చేసుకుంటూ బిల్డింగ్ ఇంకా పూర్తి కాకుండా క్లాసులు పెడుతూ ఇటువంటి సేఫ్టీ ప్రికాషన్స్ తీసుకోకుండా స్కూల్ నిర్వహించడం చాలా దారుణం అదేవిధంగా నెల్లూరు జిల్లా విద్యాశాఖ అధికారులు పట్టించుకోకుండా ఉన్నారని స్కూల్ ముందు ఆందోళన చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు నగర సహాయ కార్యదర్శి మస్తాన్ నగర ఉపాధ్యక్షుడు నవీన్ హర్ష ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి శివం ఏఐఎస్ఎఫ్ నగర కమిటీ సభ్యులు మౌళి తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల కాలనీలో ప్రెసిడెంట్ మండవ వెంకటరావు అధ్యక్షతన సమావేశం

విశాలాంధ్ర-కావలి : దివ్యాంగుల కాలనీ సమస్యలైన 1.ఖాళీ ప్లాట్స్ మునిసిపాలిటీ వారు ఎంఎల్ఏ అదేశాను మీదట నోటు శేసి కొన్నారు త్వరగా ఇంటినీ నిర్మించి కొండి 2.అసం పూర్ణంగా వున్న ఇల్లు కట్టుకొనుటకు బిల్లులు ఎంఎల్ఏ ద్వారా ఇప్పిస్తాము పూర్తి గా కట్టుకోండి .3.దివ్యాంగు లా స్థలాలు లో కొంత మంది దొంగ పట్టాలు సృష్టించి అమ్ముతున్నారు.కనుక వారు కనుక ప్రతివక్క పట్టాదారు లేక వికలంగ్ పొగిషన్ దారు అప్రమత్తతో వుండి ఇల్లు నిర్మించి కోవాలి 4.దివ్వంగుల కాలనీలో వైసిపి అధికారంలో ఉన్నప్పుడు కొంతమంది అప్పటి ఎంఎల్ఏ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆదేశానుసారం ఇన్డైరెక్టా సపోర్ట్ చేసి జగదీష్ రెడ్డి ఎక్స కౌన్సిలర్ పేరం వెంకటేశ్వర్లు గుంజి శ్రీను ఎం ర్ ఓ కారు డ్రైవర్ గోపి వికలాంగుడు పోచిన వెంకటరావు , టీసీ మాల్యాద్రి మొదలగు వారు అప్పటి ర్ ఐ శ్రీనివాసులు ఇండైరెక్ట ఎం ర్ ఓ రామకృష్ణ ,ఆర్డీవో పోలీసు స్ ఐ మాల్యాద్రి డి ఎస్ పి ప్రసాద్ ఆధ్వర్యంలో అక్రమంగా కట్టించినారు ప్లాట్ 254,279,280, దివ్వాంగుల వి ఖాళీ ప్లాట్స్ సకాలంగుల చేత దరోజన్యంగా కత్తించినారు 5.261,262,263,264,265,266,267,268,269

బాలచెన్నయ్య మృతి బాధాకరం:సంతాపం తెలిపిన మంత్రి ఆనం

విశాలాంధ్ర-నెల్లూరు:మాజీ జిల్లా పరిషత్ చ్కెర్మన్ డాక్టర్ బాలచెన్నయ్య మృతి బాధాకరం సంతాపం తెలిపిన మంత్రి ఆనం రామనారాయ ణరెడ్డినెల్లూరు జడ్పి చ్కెర్మన్గా, వైద్యుడిగా జిల్లా ప్రజలతో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్న దళిత నేత డాక్టర్ బాలచెన్నయ్య సేవలు మరువలేనివిఆనం కుటుంబ ఆత్మీయుడు డాక్టర్ బాలచెన్నయ్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలుపుతూబాలచెన్నయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ఆభగవంతుడిని ప్రార్థిస్తున్నా అని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రకటన ద్వారా తెలిపారు

త్రుటిలో తప్పిన ప్రాణాపాయం

విశాలాంధ్ర-కలువాయి : మండల కేంద్రమైన కలువాయి లో సుసర్ల వారి వీధిలో శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవ స్వామి దేవస్థానం రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న వృద్ధురాలు పై 11 కెవి విద్యుత్ వైరు తెగి పక్కకి పడడంతో పెనుప్రమాదం తప్పినట్లు తెలుస్తుంది, గ్రామస్తులు విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో వెంటనే విద్యుత్ సిబ్బంది తెగిన విద్యుత్తు లైను పునరుద్ధరించారు.

కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలు సంతోషం: వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:బుచ్చిరెడ్డి పాళెం పట్టణ సమగ్రాభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నట్టు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి వెల్లడించారు. బుచ్చి పట్టణ పరిధిలోని 3 వ వార్డులో నిర్వహించిన పబ్లిక్ గ్రీవెన్స్ లో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి స్థానికి నాయకులు ఘన స్వాగతం పలికారు. స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులతో కలిసి ఆమె 3 వ వార్డులోని ఇస్కపాళెం, అరుంధతివాడ, దుర్గానగర్ తదితర ప్రాంతాలలో పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పధకాల పై ఆమె ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి గారు అహమ్మదాబాద్ లో విమాన ప్రమాదంలో అశువులు వారి ఆత్మశాంతి కోరుతూ రెండు నిమాషాలు మౌనం పాటించి ప్రసంగం ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలో ప్రధాన మంత్రి ఆవాజ్ యోజన 2.0 పధకంలో భాగంగా ఇళ్ళు లేని 286 నిరుపేదలకు ఇళ్ళు మంజూరు అయ్యాయన్నారు. లబ్దిదారులకు 2 లక్షల 50 వేలతో ప్రభుత్వం ఇళ్ళు నిర్మించి యివ్వనుందన్నారు. 3 వ వార్డు పరిధిలోని ఇస్కపాళెం అరుంధతి వాడలో తాగునీటి సమస్యను సత్వరమే పరిష్కరించాలని ఆమె అధికారులను ఆదేశించారు. కృష్ణా ధియేటర్, దుర్గానగర్ ప్రాంతాలలో త్వరలోనే రోడ్లు,డ్రైన్ల నిర్మాణం చేపడతామన్నారు. కూటమిప్రభత్వం అధికారంలోనికి వచ్చాక బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలో ప్రణాళికా బద్దంగా అభివృద్ధి పనులు చేసుకుంటూ వేస్తున్నామన్నారు. ఇప్పటికే వివిధ వార్డులలో జనరల్ ఫండ్స్, ఎంపి లాడ్స్, సి ఎస్ ఆర్ ఫండ్స్ ద్వారా చేస్తున్న అభివృద్ధి పనుల గురించి వివరించారు. తేజా డెవలపర్స్ వారి సి ఎస్ ఆర్ ఫండ్స్ ద్వారా చేపట్టిన మార్కెట్ నిర్మాణం దాదాపు పూర్తయిందని త్వరలోనే ప్రారంభించనున్నామన్నారు. బుచ్చి పట్టణంలో విద్యుత్ ఓవర్ లోడ్ తగ్గించేందుకు పంచేడు వద్ద ఒక 33 కెవి సబ్ స్టేషన్ నిర్మాణంలో వుందని బుచ్చి పట్టణంలో మరో 33 కెవి సబ్ స్టేషన్ నిర్మాణానికి స్థలాన్వేషణ చేస్తున్నామన్నారు. నాగమాంబపురం వద్ద ఆటోనగర్ నిర్మాణంతో పట్టణంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారం అవుతుందన్నారు. ఎన్నికలకు ముందు యిచ్చిన ప్రతి హామీ అమలుకు ప్రభుత్వం చిత్తశుద్ధితోకృషి చేస్తుందన్నారు. ఈ నెల 20 న అన్నదాత సుఖీభవ పథకం, ఆగష్టు15 నుంచి మహిళలకు ఉచితబస్సు పథకాలుఅమలు చేయనున్నట్లు ఆమె పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు.ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో రాష్టంలో గుంతల రోడ్లు మాయమయ్యాయన్నారు. మంత్రి లోకేష్ విద్యారంగంలో సమూల మార్పులు తీసుకొస్తున్నారని రాష్టంలో విన్నూత్నంగా ప్రతి క్లాస్ కు ఒక టీచర్ విధానాన్ని తీసుకొచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి పాళెం మున్సిపల్ కమీషనర్ బాలకృష్ణ, ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ, స్థానిక కౌన్సిలర్ అందె ప్రత్యూష, వైస్ చైర్మన్లు యారటపల్లి శివకుమార్ రెడ్డి, నస్రీన్ ఖాన్, కౌన్సిలర్లు పుట్ట లక్ష్మి కాంతమ్మ, శ్రేదేవి బుచ్చి మండల అర్బన్, రూరల్ టిడిపి అధ్యక్షులు గుత్తా శ్రీనివాసరావు, బెజవాడ జగదీష్, టంగుటూరి మల్లారెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు హరికృష్ణ, ఎంవి శేషయ్య, రామనాయుయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మంచి చేస్తుంటేవైసీపీ నేతలకు కడుపు మంట ఎందుకో :మంత్రి పొంగూరు నారాయణ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:రాష్ట్ర ప్రజ లకు సీఎం చంద్రబాబు మంచి చేస్తుంటే వైసీపీ నేతలకు కడుపు మండిపోతుందని మంత్రి పొంగూరు నారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. తల్లికి వందనం పథకం పై వైసీపీ నేతలు అర్థరహిత విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. తల్లికి వంద నం డబ్బులు లోకేష్ అకౌంట్లోకి పోతున్నా యంటూ వైసీపీ దుష్ప్రచారం చేయడాన్ని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. నెల్లూరు కార్పొరేషన్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో అధికా రులు ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం మీడియా తో మాట్లాడుతూ వైసీపీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం పథకాన్ని అమలు చేస్తున్నామని... దాన్ని వైసిపి జీర్ణించుకోలేకపోతుందని విమ ర్శించారు. ఒకే రోజు 67.25 లక్షల మందికి పదివేల కోట్ల రూపా యలు కేటాయించామని వివరించారు. ఖజానా ఖాళీగా ఉన్నప్పటికీ తల్లికి వందనం పథకాన్ని అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం 42 లక్షల మందికి కేవలం 5000 కోట్లే ఖర్చు పెట్టిందని గుర్తు చేశారు. కుటుంబంలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి తల్లికి వందనం పథకాన్ని అమలు చేస్తున్నామని.. ఒక్క పిల్లాడికి మాత్రమే ఇచ్చి కుటుంబంలో చిచ్చుపెట్టే సంస్కృతి తమది కాదని ఆయన అన్నారు. ఆగస్టులో మహిళలకు ఉచిత బస్సు హామీని అమలు చేయ బోతున్నామని నారాయణ స్పష్టం చేశారు. 2.25 లక్షల మందికి అన్న క్యాంటీన్ల ద్వారా ఐదు రూపాయలకే చక్కటి భోజనం అందిస్తున్నామని వివరించారు. రాష్ట్రంలోని చిన్నారులకు మేనమామ అని చెప్పుకునే జగన్మోహన్ రెడ్డి.. కంసుడి అవతారం ఎత్తారని విమర్శించారు. వైసిపి ఐదేళ్ల కాలంలో రాష్ట్రంలోని వ్యవస్థలన్నీ నిర్వీర్యం అయ్యాయని.. అప్పులు,చెత్త మిగిల్చి వెళ్లారని మండిపడ్డారు. చంద్రబాబు సమర్థవం తమైన పాలనతో పరిస్థితులు చక్కబడుతున్నాయని.. కొన్ని రోజులు ఓపిక పడితే హామీలన్నీ పూర్తిస్థాయిలో అమలు చేస్తామని మంత్రి నారాయణ వెల్లడించారు.

జైల్లో కాకాణి గోవర్ధన్ రెడ్డికి మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పరామర్శ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: నెల్లూరు చెముడు గుంటలోని జిల్లా సెంట్రల్ జైల్లో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని మాజీ మంత్రి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ములఖత్..అయ్యి పరామర్శిం చారు.ఈ అక్రమ కేసు నుండి గోవర్ధన్ రెడ్డి నిర్దోషిగా బయటికి వస్తారన్న విశ్వాసం పెద్దిరెడ్డి వ్యక్తం చేశారు.ఈ సందర్బంగా మాజీ యంపి అనంత వెంకటరామిరెడ్డి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్ర శేఖర్ రెడ్డిమేరీగ మురళీ, మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, రూరల్ ఇంచార్జ్ ఆనం విజయ్ కుమార్ రెడ్డితో కలిసి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పాత్రికేయు లతో మాట్లాడుతుకూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయలేకే.. డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందన్నారు. అందులో భాగంగా కాకాణి గోవర్ధన్ లాంటి సౌమ్యుడిపైఅక్రమ కేసు బనాయించి ఇబ్బం దులకు గురి చేస్తున్నారని అన్నారు. కోర్టులు కూడాఅభ్యంతరం తెలియచేస్తున్నసెక్షన్లు బనాయించి ఈరోజు వైఎస్ఆర్సిపి నేతలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని తెలిపారు.ఇలా కేసులు పెడితే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ భయపడుతుందనికూటమినేతలు ఆలోచన లో వున్నారు.అక్రమ కేసులకు వైఎస్ఆర్సిపి భయపడదనికూటమి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పే రోజుదగ్గర్లోనే ఉందన్నారు.ఎలాంటి ఆధారాలు లేకుండా తప్పుడు కేసులు బనాయించే.. దుష్ట సంస్కృతిని.. కూటమి ప్రభుత్వం తెరమీదకి తీసుకొచ్చిందన్నారు. తప్పుడు కేసుల సంస్కృతి మంచి పద్ధతి కాదని ఎంతో మంది వారిస్తున్నప్పటికీ కూడా.. కూటమి.. వైఎస్ఆర్సిపి నేతలపై అక్రమ కేసులు కొనసాగిస్తూనే ఉందన్నారు.ఇలాంటి దుష్ట సంస్కృతికి పాల్పడుతున్న కూటమి ప్రభుత్వం.. భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.కాకాణి గోవర్ధన్ రెడ్డి పై అక్రమ కేసులు పెట్టి వారిని వేధించడం అన్యాయం. ఎప్పుడూ లేని విధంగా పీటీ వారెంట్లు వేస్తూ వరస కేసులు తో గోవర్ధన్ రెడ్డి గారిని అక్రమంగా నిర్బంధిస్తున్నారు.గతంలో ఎప్పుడూ లేని పరిస్థితులు ఈ రాష్ట్రంలో చూస్తున్నాం.నేను ఏడు సార్లు ఎమ్మెల్యేగా ఉన్నాఇలాంటి వ్యవహారం ఏ ముఖ్యమంత్రి చేయలేదు అని రాంచంద్రారెడ్డి అన్నారు కచ్చితంగా దీనికి కూటమి ప్రభుత్వంమూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందిరాష్ట్రంలో రాజ్యాంగం ఉందా అన్న విధంగా పాలన సాగుతుందిఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పోలీసులఆధ్వర్యంలో ప్రపంచ రక్త దాతల దినోత్సవం

విశాలాంధ్ర -కందుకూరు:ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా కందుకూరు సబ్ డివిజన్ పోలీస్ వారి ఆధ్వర్యంలో కందుకూరు పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరం లో 61మంది రక్త దానం చేశారు. కందుకూరు రెడ్ క్రాస్ సబ్ బ్రాంచ్ సహకారంతో జరిగిన రక్త దాన శిబిరం లో కావలి రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ వారు రక్త సేకరణ చేశారు. కందుకూరు సి ఐ వెంకటేశ్వర రావు, ఎస్సై శివ నాగరాజు, కానిస్టేబుల్స్, ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల, బి ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యా సంస్థలు, మానవత, వివిధ కార్మిక సంఘాలు, విద్యార్థులు రక్త దానం చేశారు.ఈ సందర్భంగా కందుకూరు డీఎస్పీ సి హెచ్ వి.బాల సుబ్రహ్మణం మాట్లాడుతూ రక్త దానం తో ప్రాణాపాయం లో వున్న రోగులను కాపాడే వారు దేవుడి తో సమానం, ప్రతి ఒక్కరూ రక్త దానం చేయాలని అన్నారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 18నుండి 60 సంవత్సరాల వయసు వారు ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్త దానం చేస్తే వారిలో ఎక్కువగా ఉండే కొలెస్ట్రాల్, ఐరన్ నిల్వలు తగ్గి మంచి ఆరోగ్యం తో వుంటారని అన్నారు. కందుకూరు పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్ఐ పి.శివనాగరాజు మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన యువత అందరూ రక్తదానాన్ని అలవాటుగా చేసుకొని ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయాలని కోరారు.కందుకూరు రెడ్ క్రాస్ చైర్మన్ చన్నా వెంకట రామాంజనేయులు మాట్లాడుతూ రక్త దానం, నేత్ర దానం, అవయవ దానం, ప్రకృతి వైపరీత్యాల లో సహాయం చేయడంలో ప్రపంచ వ్యాప్తంగా రెడ్ క్రాస్ సేవలు గురించి వివరించారు.ఈ కార్యక్రమానికి చిలకపాటి మధు గ(రీఫ్రెష్మెంట్స్), అప్సర సప్లయర్స్ వారు సహకరించారు. ఈ కార్యక్రమంలో రక్త దానం చేసిన రక్త దాతలకు కందుకూరు డీఎస్పీ సి హెచ్ వి.బాల సుబ్రహ్మణ్యం అభినందనలు తెలిపారు.

టీం సేవియర్స్‌కు రాష్ట్రస్థాయి అవార్డు..సేవియర్స్ అధ్యక్షులు ఎన్. ప్రణీత్ అవార్డు అందజేసిన ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్

విశాలాంధ్ర-కావలి : కావలి,ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని రెడ్ క్రాస్ రాష్ట్ర శాఖఆధ్వర్యంలో, గుంటూరులోని భారతీయ విద్యా భవన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా రక్తసేకరణలో ప్రతిభ చూపిన పలు రెడ్ క్రాస్ శాఖలకు, స్వచ్ఛంద సంస్థలకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖమంత్రి సత్యకుమార్ యాదవ్ పురస్కారాలు అందజేశారు. కావలి రెడ్ క్రాస్ రక్త కేంద్రం ద్వారా నిర్వహించిన రక్తదాన శిబిరంలో అవార్డు లభించాయి. 2023-24 సంవత్సరంలో ఒక్కరోజులో అత్యధిక సంఖ్యలో రక్తదాతలను సమీకరించి రాష్ట్ర స్థాయిలో ప్రధమస్థానం పొందిన సేవియర్స్ వాలంటరీ ఆర్గనైజషన్ (టీం సేవియర్స్)అధ్యక్షుడు నల్లిపోగు ప్రణీత్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ నుండి పురస్కారం అందుకున్నారు. కావలి టీం సేవియర్స్ రాష్ట్రస్థాయిలోనే ప్రథమ అవార్డు దక్కించుకుంది. ఒకేరోజులో 2023 అక్టోబర్ 13వ తేదీన టీం సేవియర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో రికార్డ్ స్థాయిలో 614 మంది పాల్గొని రక్తదానం చేశారు. 2023, 24 రెడ్ క్రాస్ వార్షిక సంవత్సరంలో అతిపెద్ద రక్తదాన శిబిరంగా టీం సేవియర్ గుర్తింపు పొంది రాష్ట్ర రెడ్ క్రాస్ శాఖ ద్వారా రాష్ట్రంలోని ప్రథమ అవార్డు రావడం సంతోషకరమన్నారు. ఈ అవార్డు ప్రతి టీం సేవియర్స్ సభ్యులకు చెందుతుందని సహకరించిన కావలి ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, విద్యాసంస్థలకు, కావలిరెడ్ క్రాస్ నాయకత్వానికి ఎన్ ప్రణీత్ కృతజ్ఞతలు తెలిపారు.

ప్రతి ఒక్కరూ యోగ, ధ్యానంతోనే ఆరోగ్యం

విశాలాంధ్ర-ముత్తుకూరు : ప్రతి ఒక్కరూ యోగ, ధ్యానం వంటివి చేయడం వల్ల ఆరోగ్యంగా ఆనందంగా ఉండే అవకాశం ఉందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి నాగమణి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం ఈనెల 21వ తేదీన యోగా దినోత్సవం ప్రతిష్టాత్మకంగా జరపాలన్న ఉద్దేశంతో అధిక సంఖ్యలో యోగా దినోత్సవం నాడు ప్రజలు యోగ చేసేలా అవసరమైనటువంటి అవగాహన కార్యక్రమాల్ని ఇప్పటికే మండలంలో ప్రతి సచివాలయంలో నిర్వహించడం జరిగిందని ఆమె తెలిపారు. శనివారం మండల పరిషత్ కార్యాలయం బయట మండలంలోని సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ వర్కర్లు, అంగన్వాడి సూపర్వైజర్లు, ఆశ వర్కర్లు, వైద్య సిబ్బంది, మండల విద్యాశాఖ అధికారులు మధుసూదన్, హేమ సుందర్, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం సిబ్బంది వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-కందుకూరు:చేయి చేయి కలుపుదాం ఆపదలో ఉన్నవారిని ఆదుకుందాం అనే నినాదంతో శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ వారి ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ఉన్నారు.అదే బాటలో దప్పళంపాడు గ్రామానికి చెందిన మాచవరం గోవిందయ్యకి యాక్సిడెంట్ జరిగి అనారోగ్యం కారణంగా ఒక కాలు తీసివేయవలసి వచ్చింది. వారిది మధ్యతరగతి కుటుంబం,వైద్య ఖర్చులకోసం చాలా డబ్బులు వెచ్చించారు. వారు ప్రస్తుతం ఇబ్బందుల్లో ఉన్నారని, ఒక స్వచ్ఛంద సంస్థ ద్వారా ఉచితంగా కృత్రిమ కా లు ఇచ్చారు, కానీ వారికి అది సెట్ కాలేదు. వారి కాలుకు వీలుగా కృత్రిమ కాలుకోసం ఆర్థిక సహాయం అవసరమని మన సొసైటీ దృష్టికి తీసుకువచ్చారు. ప్రస్తుతం వారి భార్య వారి అమ్మాయి పనికి వెళ్లి వారి కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఈరోజు శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ కందుకూరు సభ్యులు, మరియు కొంత మంది దాతల సహకారంతో ఈరోజు వారికి 10000/- నగదును అందజేయటం జరిగింది.ఈ సందర్భంగా శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు రవ్వా శ్రీనివాసులు మాట్లాడుతూ గోవిందయ్య ఇబ్బందుల్లో ఉన్నారని చెప్పగానే వారికి సహకారం అందించడానికి ముందుకు వచ్చినా దాతలకు పేరుపేరునా ధన్యవాదములు తెలిపామని అన్నారు.ఈ కార్యక్రమంలో కొణిజేటి అనిల్ కుమార్ పాల్గొన్నారు.

మడమనూరు అంగన్వాడిలో సామూహిక అక్షరాభ్యాసం

విశాలాంధ్ర-మనుబోలు : మనుబోలు మండలంలోని మడమనూరు గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో మడమనూరు సెక్టర్ సెక్టార్ సూపర్వైజర్ పద్మజ ఆధ్వర్యంలో అంగన్వాడిలోని పిల్లలందరికీ శుక్రవారం సామూహిక అక్షర అభ్యాసాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వెంకటాచలం ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ విజయలక్ష్మి ఆదేశాల మేరకు కొత్తగా చేర్చుకునే పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. మూడు సంవత్సరాల నిండిన పిల్లలును అంగన్వాడీ బడిల చేర్చాలని సూచించారు. అంగన్వాడి బడి పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. అనంతరం తల్లులతో అంగనవాడి బడిబాట ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగనవాడి వర్కర్లు: ఉమా,రాజేశ్వరి, జ్యోతి, కాంతమ్మ,ఆయాలు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పశుపోషకులకు వైద్య సేవలను అందిస్తాం.. వైద్యాధికారి ఎస్. సుధాకర్



విశాలాంధ్ర-కందుకూరు: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పశు పథకాలను విజయవంతం చేస్తామని మాచవరం పశు వైధ్యాధికారి ఎస్. సుధాకర్ అన్నారు. మండలంలోని కోవూరు పశు వైద్యశాల నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చి ఆయన బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశుపోషకుల కుపలు రకాల టీకాలు, బీమా, తదితర పథకాలను వారికి అందిస్తామని పేర్కొన్నారు. రైతులు గొర్రెలు, మేకలు తదితర వాటికి సంబంధించిన వ్యాధుల గురించి సిబ్బంది దృష్టికి తీసుకురావాలన్నారు.

మంత్రిని కలసిన బిజెపి నేత

విశాలాంధ్ర -మనుబోలు: విజయవాడలోని తన క్యాంపు కార్యాలయంలో రెవెన్యూ మినిస్టర్ అనగాని సత్యప్రసాద్ ను మనుబోలు మండలం వెంకన్నపాలెం గ్రామ జిల్లా బిజెపి నేత వాసిరెడ్డి రామిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి బోకే అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సర్వేపల్లి నియోజకవర్గం రాజకీయ విశేషాలను చర్చించారు. ముఖ్యంగా నియోజకవర్గంలో బిజెపి బలోపేతం కూటమి ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లే ప్రయత్నం చేయాలని ఆయన ఆదేశాలు ఇచ్చారు. అదేవిధంగా ప్రభుత్వం రాబోయే రోజుల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గురించి కూడా వివరించాలని కోరారు.

కలువాయి సచివాలయాలలో యోగాంధ్ర

విశాలాంధ్ర-కలువాయి : కలువాయి సచివాలయం 1,2 వద్ద సచివాలయ సిబ్బంది శనివారం యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా సిబ్బంది యోగ చేశారు.ప్రతి రోజు ఇరవై నిమిషాలు యోగా చేయడం వలన ఆరోగ్య సమస్యలు దగ్గరికి అని సచివాలయ సిబ్బంది తెలిపారు. విధి నిర్వహణలో యోగా వల్ల ఒత్తిడి ఉండదన్నారు.

నేషనల్ హైవే ఇరువైపుల జంగిల్ క్లియరెన్స్

విశాలాంధ్ర -కలువాయి : కలువాయి మండలం కుల్లూరు వద్ద నేషనల్ హైవే 565 ఇరువైపులా హైవే అథారిటీ వారు జేసీబీ సహాయంతో హైవే రోడ్ ఇరువైపుల కంపను శనివారం తొలగిస్తున్నారు. వరుసగా ఇటీవల యాక్సిడెంట్‌లు ఎక్కువగా జరుగుతున్న నేపథ్యంలో రోడ్ ఇరువైపుల కంపను తొలగిస్తున్నారు.

రాపూరులో శ్రీమహావిష్ణువుకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు

విశాలాంధ్ర -రాపూరు : రాపూరు మేజర్ పంచాయతీలోని మద్దుల మడుగు సమీపంలోని శ్రీ మహావిష్ణువు శ్రీ అయ్యప్ప దేవాలయంలో శనివారం ప్రత్యేక పూజలు అభిషేకాలు అత్యంత వైభవంగా జరిగింది. ఉభయదాతలు వేంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు నిర్వహించారు.ఉదయం 6 గంలకు స్వామికి అభిషేకాలు, అనంతరం ప్రత్యేక పూజలు ఆలయ ప్రధాన అర్చకులు రాము స్వామి వేదమంత్రాలతో పూజలునిర్వహించి నైవేద్యం, భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు.

ప్రారంభానికి ముస్తాబవుతున్న ప్రభుత్వ నూతన భవనాలు

విశాలాంధ్ర -రాపూరు : రాపూరులో తహసిల్దార్ కార్యాలయం,సబ్ ట్రెజరీ, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయల నూతన భవానాలు ప్రారంభానికి ముస్తాబవుతున్నయి.నూతన భవనాల నిర్మాణాలు పూర్తి అయి మైన్ రోడ్డు నుండి కార్యాలయల వరకు సిమెంట్ రోడ్డు పనులు ముమ్మరంగా జరుగు తున్నాయి త్వరలో ప్రభుత్వ కార్యాలయాల నూతన భవనాలు ప్రారంభం కాబోతున్నాయి.

వినూత్న పద్ధతిలో బడిబాట కార్యక్రమం

విశాలాంధ్ర-కలువాయి : కలువాయి బివిఎన్ఆర్ జడ్పీ హైస్కూల్ ఆంగ్ల ఉపాధ్యాయుడు జి,పెంచల పుల్లయ్య ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా శనివారం రోజు రాజు పాలెం,మదన్నగారిపల్లి,వెంకట్రామరాజుపేట,ఉయ్యాలపల్లి,ఎర్రబెల్లి,చింతలపాలెం,రామన్నగారి పల్లి,సీతారాం పల్లి గ్రామాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమం వినూత్న పద్ధతిలో బైక్ మీద మైక్ సెట్ ఏర్పాటు చేసుకుని గ్రామాలు తిరుగుతూ పాంప్లెట్ పంచుతూ ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వం అందిస్తున్నటువంటి ఉచిత సౌకర్యాలను వివరిస్తూ బడి ఈడు పిల్లలను బడిలో చేర్చాలని డ్రాప్ అవుట్ విద్యార్థులను తిరిగి బడిలో చేర్చాలని గ్రామ గ్రామలో ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ బడుల్లో. ఉచిత పుస్తకాలు. ఉచిత నోట్స్ లు ఉచిత దుస్తులు. బెల్టు షూలు. బ్యాగులు. అన్ని ఉచితంగా ఇస్తారని పైసా ఖర్చు లేకుండా గవర్నమెంట్ 15 వేల రూపాయలు తల్లికి వందనం కింద ఇస్తారని నాణ్యమైన సన్న బియ్యంతో కూడిన మధ్యాహ్న భోజన పథకం చిక్కీలు రాగి జావా గుడ్డు వంటి పౌష్టికాహారం విద్యార్థులకు లభిస్తుందని తెలిపారు. గవర్నమెంట్ పాఠశాలలో విద్యార్థులకు ఫ్రీ హాస్టల్ బస్సు పాసులు కూడా అందజేస్తారని తెలిపారు. గవర్నమెంట్ పాఠశాలలోని ఉపాధ్యాయులు బోధనాలకు కలిగి ఒత్తిడి లేని విద్యను అవగాహన పూరితమైన విద్యనందిస్తారని తెలిపారు. ఆటపాటలతో, కంప్యూటర్ ఆధారిత విద్య. మా పాఠశాల యొక్క ప్రత్యేకతగా వివరించారు. ఆడపిల్లల కోసం ప్రత్యేకంగా జూనియర్ కళాశాల ఉందని తెలిపారు.

మాలకొండలక్ష్మీనరసింహస్వామి హుండీ ఆదాయం రూ.1,14,73,106

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: పవిత్రపుణ్యక్షేత్రం మాల కొండ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానానికి 11శనివారాల హుండీ ఆదాయం రూ. 1,14,73,106 వచ్చినట్లు ఉపకమీషనర్, ఆలయ కార్యనిర్వాహనాధి కారి ఎస్. చంద్రశేఖర్ తెలిపారు. శుక్రవారం మాలకొండ కొండపై ఉన్న దేవస్థానం కళ్యాణ మండపంలో 11శనివారాలకు సంబందించిన హుండీలు తెరిచి లెక్కించినట్లు తెలిపారు. బంగారం 308 గ్రాములు, వెండి కేజీ 2-415-000గ్రాములు, అమెరికా డాలర్స్ -251, సింగపూర్ డాలర్స్- 80, మలేషియన్ రింగ్గిట్స్-2, ఇంగ్ల ఇంగ్ల%శీ%డ్ పౌండ్స్ -20,వియన్నాం డాంగ్-10000, సౌత్ ఆఫ్రికన్ రౌండ్-100, వచ్చినట్లు తెలిపారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంనకు పర్యవేక్షణ అధికారి జి వి.సత్యనారాయణ. తడిఖీదారు ఇన్స్పెక్టర్ కందుకూరు పర్యవేక్షణలో నిర్వహించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచల కోనలో పోటెత్తిన భక్తులు

కన్నుల పండువగా నృసింహుని కల్యాణం

విశాలాంధ్ర-రాపూరు : రాపూరు మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన దేవస్థానంలో బ్రహ్మోత్సవాలు అనంతరం 5వ శనివారం కావడంతో రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు పెనుశిల లక్ష్మీనర సింహాస్వామి, ఆదిలక్ష్మీదేవి, ఆంజ నేయస్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఉదయం 4 గంటలకు స్వామి వారి నిజరూప దర్శనం అభిషేకాలు,సుప్రభాతం, పూలంగిసేవ నిర్వహించారు. ఉద యం 10 గంటలకు స్వామి, అమ్మ వార్ల కల్యాణ మండపానికి వేంచేపు చేశారు. అనంతరం వివిధ ఆభ రణాలు, పుష్పాలతో స్వామి,అమ్మ వార్లను అలంకరించి వేదపండితు లు,అర్చకులు,మంత్రోచ్ఛరణలు పటిస్తూ కనుల పండువగా కల్యా ణం జరిపించారు. రాత్రి 7 గంటలకు ఊంజల్ సేవ, అనంతరం స్వామి, అమ్మవార్లను తిలకించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయ డిప్యూటీ కమిషనర్ పోరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ప్రత్యక్షంగా పర్యేక్షించారు.

కావలిలో రాష్ట్రస్థాయి బాడీబిల్డింగ్ పోటీలు

విశాలాంధ్ర-కావలి: నెల్లూరు జిల్లా బాడీబిల్డింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 22వ తేదీ ఆదివారం కావలిలోని బృందావనం కాలనీ కళ్యాణ మండపంలో 'మిస్టర్ సింహపురి స్టీల్ మెన్ బాడీబిల్డింగ్ ఛాంపియన్‌షిప్ 2025' రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించబడుతుందని ఈ ఛాంపియన్‌షిప్‌లో మహిళల ఫిజిక్ మోడలింగ్‌కు విశేష ప్రాధాన్యత ఇవ్వబడుతుందని నెల్లూరు జిల్లా బాడీ బిల్డింగ్ అసోసియేషన్ అధ్యక్షులు కే మాధవరెడ్డి ఆర్గనైజేషన్ సెక్రటరీ బి జగన్, గౌరవ సలహాదారులు శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పోటీలలో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 150 మంది క్రీడాకారులు పాల్గొననున్నారు. పోటీలను 10 విభాగాలలో, 50 కిలోల నుండి వివిధ వెయిట్ కేటగిరీలలో నిర్వహిస్తారు అని మహిళల్లో బాడీబిల్డింగ్ పట్ల ఆసక్తిని పెంపొందించే లక్ష్యంతో, అంతర్జాతీయ క్రీడాకారిణులు సంధ్యా నడక్ (మిస్ ఏషియా, మిస్ వరల్డ్, మిస్ ఇండియా ఫెడరేషన్ గోల్డ్ మెడలిస్ట్) తమిళనాడుకు చెందిన సనాస్ బేగ్ ఫిజిక్ మోడలింగ్

డెమో ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమానికి రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు, కావలి శాసన సభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి, కావలి ఆర్టీవో వంశీకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. బాడీబిల్డింగ్ ఔత్సాహికులందరూ ఈ అద్భుత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

వాహనాలు రోడ్డుపై పార్కు చేస్తే చర్యలు:పట్టణ ఎస్ఐ శివ నాగరాజు

విశాలాంధ్ర-కందుకూరు:కందుకూరు పట్టణంలో రోజురోజుకు ట్రాఫిక్ సమస్య తీవ్రమవుతున్న తరుణంలో కందుకూరు పోలీసు వారు ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు చేపట్టారు. ఈరోజు ఉదయం పట్టణ ఎస్సై శివ నాగరాజు పట్టణంలో రోడ్లపై వాహనాలు పార్కింగ్ చేసిన వారిని తీయించి ఫుట్ పాత్ మీద పెట్టుకోవాలని సూచించారు. ప్రతి షాపు యజమాని షాపులోకి కొనుగోలుకి వచ్చే వారి వాహనాలు ఫుట్ పాత్ మీదనే పార్కింగ్ చేయించుకోవాలని చెప్పారు. లేకుంటే ఆ బాధ్యత షాప్ యజమానిదేనని అన్నారు. కందుకూరు పట్టణంలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు ప్రతి ఒక్కళ్ళు పోలీసులకు సహకరించాలని ఎస్సై శివ నాగరాజు కోరారు.

యోగా ప్రతి రోజు చేస్తే మానసిక ఓత్తిడి దూరం: ఎంపిడిఓ.

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: యోగాసనాలు క్రమ పద్ధతిలో చేస్తే మన ఆరోగ్యం మెరుగుపడుతుందని ఎంపిడిఓ నరేంద్ర దేవ్ తెలిపారు. శనివారం ఉదయం యోగాంధ్ర మాసోత్సవాలలో భాగంగా వలేటివారిపాలెం మండలం లోని 15 సచివాలయం లలో ఎంపిడిఓ నరేంద్ర దేవ్ ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగాసనాలు, మన సంస్కృతి సాంప్రదాయాల గురించి భవిష్యత్తు తరాలకు తెలియజేయాలన్నారు. ప్రతిరోజు యోగా చేయడం వలన సంతోషంగా ఆరోగ్యంగా ఉంటూ హాస్పిటల్ వెళ్లే పని తగ్గుతుందన్నారు. ప్రతి ఒక్కరూ యోగాంధ్ర కార్యక్రమంలో రిజిస్ట్రేషన్ చేసుకుని ఈ నెల 21వ తేదీన జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం నకు తప్పకుండా హాజరుకావాలని పిలుపునిచ్చారు. దైనందిక కార్యక్రమాల్లో భాగంగా ప్రతిరోజు 45 నిమిషాలు యోగా మెడిటేషన్ కు కేటాయించి యోగాసనాలు మెడిటేషన్ చేయడం వలన మిగిలిన టైం రోజంతా సంతోషంగా ప్రశాంతంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ దయాసాగర్, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది, ఉపాధిహామీ సిబ్బంది, అగ్రికల్చర్ అసిస్టెంట్ లు, హెల్త్ సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు, ఉపాధిహామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

రెడ్డి ఫౌండేషన్ ద్వారా పేద రెడ్డి విద్యార్థులకు చేయూత

విశాలాంధ్ర-కావలి: మన రెడ్డి ఫౌండేషన్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో గత నెల కావలి పట్టణంలో పదవ తరగతి ఉత్తీర్ణులైన రెడ్డి విద్యార్థిని, విద్యార్థులకు నిర్వహించిన స్క్రీనింగ్ టెస్ట్‌లో ఉత్తమ మార్కులు సాధించిన వారిలో ఆర్థికంగా వెనుకబడిన 12 మందికి దాతల ద్వారా ఆర్థిక సహాయం అందించబడింది. ఈ సహాయంలో భాగంగా, అత్యంత నిరుపేదలైన ఆరుగురు విద్యార్థులకు ఒక్కొక్కరికి 20,000 చొప్పున, మిగిలిన ఆరుగురికి ఒక్కొక్కరికి ?5,000 చొప్పున అందజేశారు. నెల్లూరు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి విద్యార్థుల ఆర్థిక పరిస్థితి, స్క్రీనింగ్ టెస్ట్‌లో సాధించిన మార్కుల ఆధారంగా వారిని ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా మన రెడ్డి ఫౌండేషన్ ఛైర్మన్ కూరపాటి వెంకట కృష్ణారెడ్డి, సెక్రటరీ బత్తిన ప్రభాక్ రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా ప్రతిభ కలిగిన పేద రెడ్డి విద్యార్థులకు అవసరమైన ఆర్థిక సహాయం అందించి, వారు ఉన్నత శిఖరాలను చేరుకొని సమాజానికి, దేశ భవిష్యత్తుకు ఉపయోగపడేలా తమ వంతు కృషి చేస్తామని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సి. హెచ్. శ్రీనివాసులు రెడ్డి, టీ. రామిరెడ్డి, బి. రఘుకుమార్ రెడ్డి, సి. హెచ్. శ్రీకాంత్ రెడ్డి, పి. మురళీధర్ రెడ్డి, యమ్. రాంజీవి రెడ్డి, పి. శివకుమార్ రెడ్డి, బి. బాలాజీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి శనివారం ఆదాయం రూ.17,08,230

విశాలాంధ్ర-వలేటివారిపాలెం : మండలంలోని అయ్యవారిపల్లి పంచాయతీ లో కొలువుదీరి ఉన్న మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామిదేవస్థానంను దర్శించుకొనుటకు రాష్ట్రం నలుమూలలనుంచి భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చి మొక్కలు తీర్చుకొన్నారు. ఈ శనివారం భక్తులద్వారావివిధ రూపాలలో దేవస్థానం నకు వచ్చిన ఆదాయం 17,08,230రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఉపకమిషనర్, ఆలయకార్య నిర్వాహనాదికారిఎస్.చంద్రశేఖర్ తెలిపారు. అష్టోత్రం ద్వారా రూ,7,150 లు,కుంకుమార్చన ద్వారా రూ19,280లు, తలనీలాలద్వారా రూ79,475 లు,వాహన పూజలద్వారా రూ.5,100లు , ప్రత్యేక దర్శనం ద్వారా రూ.5,04,800లు, స్థల పురాణం ద్వారా రూ.300 లు,రూము అద్దెలు ద్వారా రూ.29,410లు , కవర్లు ద్వారా రూ.10,200,లడ్డూ ప్రసాదం ద్వారా రూ2,51,160లు, అన్న ప్రసాదముద్వారా రూ 7,66,365, ఇతర విరాళాలు ద్వారా 30,000రూపాయలు,వివాహముల ద్వారా 5,000 లు,మొత్తం 17,08,230రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఉపకమీషనర్, ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎస్. చంద్రశేఖర్ తెలిపారు.